# రూమ్ నంబర్ 117

వి. వి. బి. రామారావు



మెస్ గంటకోసం ఎదురుచూస్తున్న భాస్కరం వాచీ చూసి చూసి అలిసిపోయాడు. ఏడున్నరకే ఆకలివేసేస్తూంది. పొద్దున్న కాఫీ మూడు సార్లు తాగి (ఆ వెధవ సంతులుగాడివల్లే), మధ్యాహ్నం ఒంటిగంటకు కాస్త గతి కాదు. లైబ్రరీకి పోయి షెర్లాక్‌హోమ్స్ లోకంలో మైమరిచిపోయాడు. తీరా హాస్టల్‌కి వచ్చాక ప్రారంభమయింది ఆకలి. గంట విన్న మరుక్షణం ఒక్క ఉదుటున మెస్‌లోకి జొరబడ్డాడు. తనకి ఇష్టమైన చామ ఫ్రై. వండర్‌ఫుల్‌గా ఉంది. పక్కవాళ్ళతో మాట్లాడడాని కిది సమయం కాదు. గబగబా లాగించి ఇవతల పడ్డాడు. తన రూమ్ మేట్స్ సంతులుగాడు, శేషగిరి ఇంకా భోజనానికి వెళ్ళడానికి తయారవుతున్నారు. వీళ్ళు తిరిగి వచ్చేసరికి తనో చాప్టర్ పూర్తి చేద్దామని టెక్స్టు బుక్ ఆఫ్ జనరల్ సర్జరీ తీశాడు. ఓ పది నిమిషాలు చదివాడో లేదో, తలుపు శబ్దం. మిత్రుడు భవానీ శంకరం.

విసుక్కున్నాడు భాస్కరం, ఇక చదు వింతేలే అన్నట్టు.

"ఏరా! ఎక్కడా కనపడ్డంలేదు?" కుశల ప్రశ్న.

"ఏకేం? టౌన్‌లో ఉన్నావ్ పుట్టింట్లో. మాకీ హాస్టల్ మెతుకులే గతి ... అయినా, ఈ వెధవ జీవితం ఎవడు కనిపెట్టాడో, వెధవ తిండి, వెధవ బతుకు. పోనీ, చదువుకుందా మంటే ఎప్పుడూ ఏదో గోలం."

"అదంతా పాత పురాణమే కాని, మార్కు లెలా వస్తున్నాయ్?"

"ఏవో, ఓ మాదిరి."

"ఈ మధ్యేమైనా సినిమాలు చూశావా? ఎప్పుడూ పుస్తకాల గొడవేనా? మంచి ఘోస్ట్ స్టోరీ. లీలా మహల్లో. వస్తావా?"

"ఏమిటోయ్ అది?" సంతులు ప్రవేశించాడు.

"ఏం నాయనా, షికారు కెళ్ళలేదా?" కసిగా అడిగాడు భాస్కరం. తనవి తిప్పుతున్నందుకు కక్ష.

సంతులు వెనకాలే సిగరెట్టు కాల్చు కుంటూ వచ్చాడు జాన్. యూనివర్సిటీలో పారా సైకాలజీ విద్యార్థి. విపరీతంగా పుస్తకాలు చదువుతాడు. కబుర్లు రాయుడు. కథ లిస్తే అల్లేస్తాడు. సంతులికి మహా స్నేహితుడు.

"ఏమిటోయ్ ఆ ఘోస్ట్ స్టోరీ?" సంతులు ఆ టాపిక్‌ని వదలడాని కిష్టపడలేదు.

"ఏదో సినిమాలే. ఇంతకీ జాన్ పారా సైకాలజీ వాడు కదా—ఇ. ఎస్. పి. పారా నార్మల్ మానిఫెస్టేషన్స్—ఇలాంటివి నమ్ముతాడా?" భవానీకి సందేహం వచ్చింది.

"ఎంత మాట! నాకు అలాంటి కథ లన్నా, సినిమాలన్నా చాలా ఇష్టం. ఆ సమయానికి జ్ఞాపకం వచ్చింది—చాలా సంవత్సరాల క్రిందట ఈ హాస్టల్లోనే కాంతిమతి అని ఒక స్టూడెంట్ ఉండే వాడట. మా రెవ్వరైనా విన్నారా?"

"ఎవ రా కాంతిమతి, ఏ మా కథ?" భవానికి గాసిప్ అంటే మహా ఇష్టం. కథలంటే పిచ్చి.

భాస్కరానికి సంతోషంగా లేదు. పక్క లేదు. 'పెళ్లి దుంపతెగ్గ మరి, పదుల్లో విన్నట్టున్నా లేరో?' లోలోపలే నవ్వు కున్నాడు.

"కాంతిమతి మా అన్నయ్య క్లాస్ క్లాస్‌మేట్."

"కాలేజీలో ప్రాక్టికల్ చేస్తున్న ఎక్స్‌పర్ట్ మా అన్నయ్యా?" భవానీశంకరం ఎందుకో చాలా ఆశ్చర్యం ప్రకటించాడు.

"అవును. కాంతిమతి కథ చాలాకాలం మా అన్నయ్యే నాకు చెప్పాడు."

"అంతే ఏ మా కథ?" అనాలని అనుకోలేదు.

ప్రయత్నంగా మరో సిగరెట్టు అంటించి ప్రారంభించాడు జాన్.

"మా అన్నయ్య, కాంతిమతి [illegible] ... [illegible] కాంతిమతి ఓ [illegible] ... మా అన్నయ్య [illegible] జ్ఞానం [illegible]" ... [illegible] లోకి వెళ్ళిపోయాడు జాన్.

పడ్డాడు. ఏదో ఆలోచిస్తున్నాడు. దయ్యాల కథలు వింటున్నప్పుడు ప్రతి వారికీ వారి వారి జీవితాలలోని దయ్యాలకు సంబంధించిన సంఘటనలు జ్ఞాపకం రావడం కద్దు.

"నిజంగా దయ్యా లుంటాయా? కాశీపతి గదిలోకి వచ్చిం దెవరు?" భవానీ అడిగాడు.

"నర్స్ మిస్ మార్జరీ. దయ్యాన్ని ఇప్పటి వరకూ ఎవ్వరూ పది మందిగా చూడడం జరగలేదు. విద్యార్థులంతా చూశారని అన్నయ్య కథనం. ఇందులో ఏదో రహస్యం ఉంది. అన్నయ్య ఏదో దాచడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఇది దయ్యం కాదు. సొంతంగా దీన్ని వాకబు చెయ్యాలని అన్నయ్య మరో క్లాస్ మేట్ చక్రధర్ దగ్గరి కెళ్ళాను. ఇప్పు డతను రాజమండ్రిలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. కాలేజీలో ఫైనల్‌లో చేర డానికి వస్తూ రాజమండ్రిలో దిగా. మాటల మధ్య యాథాలాపంగా వాళ్ళ క్లాసుమేట్స్, కాశీపతి ప్రస్తావన తెచ్చాను. కాశీపతి మాట విని ఫక్కున నవ్వాడు చక్రధర్. నాకు నిజంగానే కోపం వచ్చింది. నా మొహంలో సీరియస్‌నెస్ చూసి అతనే అన్నాడు.

'సారీ! మీరు నిల్ నిసీ బోనమ్ అని చనిపోయిన వాళ్ళ గురించి చెడ్డగా మాట్లాడరు కదూ? కాని, కాశీపతి మమ్మల్నంతా వెధవల్ని చేసి ఆడించాడు. మీ అన్నయ్య గొప్ప లాయల్టీతో కాశీపతిని కవర్ చేశాడు. మీ అన్నయ్యే అతన్ని అకామడేట్ చెయ్యకపోతే అసలు కాశీపతి ఆటలు సాగేవికావు.'

'మిమ్మల్ని ఫూల్ చెయ్యడానికి తను చచ్చిపోయాడా?' కొంచెం విసురుగానే అడిగాను చక్రధర్‌ని.

'అతని చావు మా కందరికీ విచారాన్ని కలిగించింది. అతను మమ్మల్ని ఎంతగా ఫూల్ చేసినా. కాని, అతని ప్రవర్తనకీ, అతని చావుకూ ఏమాత్రం సంబంధం లేదు.'

'అంటే?'

'అతను ల్యూకేమియా, అంటే బ్లడ్ కాన్సర్ వల్ల చనిపోయాడు. అది ఘోరమైన జబ్బు. అప్పటికీ, ఇప్పటికీ దానికి మందు లేదు.'

నాకు కొంచెం విసుగనిపించింది. మీ డాక్టర్ల కందరికీ ఉన్న జబ్బే ఇది. ఒకలా మాట్లాడక మహా సీరియస్‌గా ప్రొఫెషనల్ ఫేస్ పెట్టేస్తారు. కొంచెం కదిల్చామా, వ్యాధుల గురించి, ఇటియాలజీ, ప్రోగ్నోసిస్, డయాగ్నోసిస్, ట్రీట్‌మెంట్ దంచేస్తారు వినేవా ళ్ళుండాలి గాని.

'అతను ల్యూకేమియాతో చనిపోయాడని అన్నయ్యే చెప్పాడు.'

'అంతేనా? అసలు సంగతి చెప్ప లేదూ?'

'అందుకే మీ దగ్గరి కొచ్చాను.' మరి ముంత దాచలేదు.

'మీ అన్నయ్య లాయల్టీ అమోఘం. (చిరునవ్వు). అసలు జరిగిన సంగతి ఇది. నీకు తెలుసేమో అనుకున్నాను. మిస్ మార్జరీ అనే నర్సుకీ, కాశీపతికీ పరిచయం అయి, చిక్కపడి ప్రేమాయణంలో పడింది. కాశీపతి బాక్‌గ్రౌండ్ తెలిసిన దయానిధికి ఈ ప్రేమాయణం చాలా అసహ్యంగా ఉండేది. కాశీపతీ, మార్జరీ ఎక్కడ కలిసేవాళ్ళో మాకు తెలియదు. కాని, రెండుసార్లు హాస్టల్లో, మీ అన్నయ్య గదిలోనే వాళ్ళు హౌషర్ చేసినట్లు మా కందరికీ తెలుసు. దాని కోసం కాశీపతి ఆడిన నాటకం అద్భుతం. ఏదో ఓ ఎముక కథను చెప్పుకుంటూ ఉండేవారు. ఆ ఇడియట్ దయానిధి గాడు దాన్ని కొంతవరకూ నమ్మాడు. మీ అన్నయ్యకు దయ్యాల మీద నమ్మకం లేదు. కాశీపతి నాటక మాడుతూంటే మీ అన్నయ్య సైలెంట్‌గా ఉండడానికి కారణాలు - మొదటిది: కాశీపతీ, తనూ చాలా దగ్గర స్నేహితులు. రెండవది: మిస్ మార్జరీ క్రిష్టియన్. మూడవది: తన గదిలోనే ఇది జరుగుతున్నట్లు అంతా అయిపోయేవరకూ తనకు తెలియదు. ఇంతకీ ఇప్పు డతను చనిపోయిన తన స్నేహితుని గురించి చెడు చెప్పడు.'

"మిత్రులంతా వాళ్ళు గదిలో ఉన్నప్పుడు తలుపు తడితే, లేదూ, ఆ అమ్మాయిని వెంబడిస్తే ..." మళ్ళీ ప్రారంభించాడు జాన్. "ఇలాంటి ప్రశ్నలకు మనకు సమాధానం తెలియదు. మాగ్జిమమ్ ఏం జరిగేదీ వార్డెన్‌కు తెలిసేది. పట్టుబడి ఉండేవాడు కాశీపతి."

మెల్లగా లేచాడు జాన్.

"మేమూ వస్తాం బస్ స్టాప్ వరకూ"

అని పంతులూ, భాస్కరం, భవానీ జాన్ వెంబడి నడిచారు. మాట పదిహేడో గదికి కొంచెం ముందుగానే అద్భుతమైన అగరువత్తుల వాసన వేసింది. ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. పంతులు చొరవచేసి గది తలుపు తట్టాడు మెల్లగా. కొంచెంసేపటి తరవాత తలుపు మెల్లగా తెరుచుకుంది. ముగ్గురూ లోపలికెళ్ళారు. జాన్ మాత్రం బయటే ఉన్నాడు. ఒక పెద్ద సాయిబాబా పటానికి పెద్ద పూల మాల వేసి ఉంది. ముందు అగరవత్తులు గది నిండా సువాసన.

"సారీ, మిస్టర్ సత్యం ... నువ్వు పూజలో ఉన్నావని మాకు తెలియదు— రేపు ఎలక్షన్లకి..." ఏదో అబద్ధం ఆడాడు పంతులుగాడు. ★




టెక్సాస్

బనియన్లు మరియు చడ్డీలు

దిగుమతిచెయ్యబడిన ఈజిప్షియన్ పత్తి నుంచి
తయారు చెయ్యబడినవి.

ప్రశస్తి పొందిన మా ప్రత్యేక రకాలు

కూల్‌టెక్స్ ★ ట్రాఫీ ★ ఎక్సెల్ ★ ఆల్టర్

ఆంధ్రప్రదేశ్ అంతటా లభిస్తున్నవి.

ధరించి ఆనందించండి.

ఫోన్ : 21256

టెక్సాస్ నిట్టింగ్ కంపెనీ,
తిరుపూర్ - 638604 (తమిళనాడు)

ఏజంటు : కె. జి. బాలక్రిష్ణన్